
ప్రజాశక్తి
మంగళవారం 21 మే 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





స్ట్రాంగ్ రూమ్‌కు సర్వీసు ఓట్లు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం సర్వీస్ ఓట్లను సోమవారం కందుకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో ఎన్నికల అధికారులు, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ సమక్షంలో భద్రపరిచారు. నియోజ కవర్గంలో 66 సర్వీస్ ఓట్లు నమోదు కాగా ఇప్పటికే 23 ఓట్లు మాత్రమే పోస్టల్ ద్వారా ఎన్నికల అధికారులకు అందినవి. వాటిని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. మిగిలిన ఓట్లకు జూన్ 4 ఉదయం 8 గంటల వరకు అవకాశం ఉన్నట్లు ఈ సందర్భంగా ఎన్నికల అధి కారులు తెలిపారు. డిటిఒ ప్రసాదు,వైసిపి పార్టీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ ముప్పవరపు. కిషోర్, టిడిపి ఛీఫ్ ఎలక్షన్ ఏజంట్ సిహెచ్ హరికష్ణ సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.



ఓటరు చైతన్యమా..అధికారుల నిర్లక్ష్యమా..?

3.96 లక్షల మంది ఓటు వేయలేదు - చనిపోయినవారు, ఒక్కొక్కరికి రెండు ఓట్లు

సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల చైనత్యం కనిపిస్తోంది.. గతంలో పోల్చుకుంటే భారీగా పోలింగ్ జరిగింది. ఎప్పుడు ఓటు వేయనివారు ఓట్లు వేశారు. రాత్రి 12 గంటల వరకు పోలింగ్ జరిగింది. ఇంత వరకు బాగున్నా ఓటర్లు జాబితాలో అనేక లోపాలు కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. చనిపోయిన వారి ఓట్లు ఇంకా జాబితాలో ఉన్నాయని సమాచారం. అలాగే ఒకొక్కరికి రెండు ఓట్లు ఉన్న సందర్భాలు కనిపిస్తున్నాయి. జిల్లాలో సుమారు 3,96,085 మంది ఓటు హక్కు వినియోగిం చుకోలేదు. ఇందులో అనేక లోపాలు కనిపిస్తున్నాయి. బిఎల్‌ఒలు సరైన విచారణ చేపట్టలేదని తెలుస్తోంది. అధికారులు పదే పదే చెప్పినా ఓటర్ల జాబితాలో పొరపాట్లు



బారులు తీరిన ఓటర్లు (ఫైల్)

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు భారీగా స్పందించారు. ఓటు అందరి బాధ్యతని గుర్తించారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లోని ఓటర్లు సైతం ఇక్కడకు వచ్చి ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. ఇది మంచి పరిణామం. జిల్లా వ్యాప్తంగా కందుకూరు, కావలి, ఆత్మకూరు, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, సర్వేపల్లి, ఉదయగిరి నియోజకవర్గాల్లో సుమారు 19,44,285 ఓట్లు ఉన్నాయి. ఇందులో 15,48,183 ఓట్లు అంటే 79.63 శాతం పోలయ్యాయి. ఇది గతంలో పోల్చుకుంటే మంచి పరిణామం. అయితే పెద్ద మొత్తంలో ఓటర్లు ఓటు వేయలేదు. సుమారు 3,96,085 మంది ఓట్లు వేయలేదని లెక్కలు చెబుతున్నాయి. ఇందులో కొంత నిజమున్నా అనేక పొరపాట్లు కనిపి స్తున్నాయి. జిల్లాలోని అనేక గ్రామాలు, పట్టణాల్లో చనిపోయిన వక్తల ఓట్లు ఎక్కువ అలాగే ఉండిపోయాయి. కొందరికి రెండు, మూడు ఓట్లు కనిపించాయి. నెల్లూరు నగరంలో కాపురం ఉంటున్న వ్యక్తులకు తమ సొంత గ్రామాల్లోనూ ఓట్లు కనిపించాయి. ఇక్కడ ఓట్లు వేసిన వారు అక్కడకు వెళ్లి వేశారు. మరికొందరు ఒక్క ఓటుతో సరిపెట్టుకున్నారు. దీంతో ఎక్కువ మంది ఓట్లు ఉపయోగించుకోలేదని తెలుస్తోంది. కలెక్టర్ పదేపదే ఎన్నికల అధికారులను హెచ్చరికలు జారీ చేసినా కింద స్థాయి అధికారులు సరిగా స్పందించలేదని తెలుస్తోంది. అధికారపార్టీ నేతల ఒత్తిళ్లతో తొలగింపులు జరగలేదని సమాచారం. కందుకూరు నియోజకవర్గంలో మొత్తం 2,28,913 మంది ఓటర్లు ఉండగా 2,03,657 మంది ఓట్లు వేశారు. 25,256 మంది ఓటు వేయలేదు. కావలి నియోజకవర్గంలో 2,38,553 మంది ఓటర్లు, అందులో 198066 మంది ఓట్లు వేశారు. 40,487 ఓట్లు వేయలేదు. ఆత్మకూరులో 215401 ఓట్లు ఉండగా, అందులో 1,79,826 మంది ఓట్లు వేశారు. 35,575 మంది ఓట్లు వేయలేదు. కోవూరులో 2,67,345 మంది ఓటర్లు ఉండగా, అందులో 2,11,976 ఓట్లు వేశారు. 55,369 మంది ఓటు వేయలేదు. నెల్లూరు నగరంలో 2,39,497 ఓట్లల్లో 1,71,763 మంది ఓట్లు వేశారు. 67,734 మంది ఓట్లు వేయలేదు. నెల్లూరు రూరల్‌లో జిల్లాలోనే అధ్వర్యం ఓట్లు ఉన్నాయి. 2,80,888 ఓట్లల్లో 1,90,324 ఓట్లు వేశారు. 90,564 మంది ఓట్లు వేయలేదు. సర్వేపల్లిలో 2,32,011ఓట్లల్లో 1,94,618 ఓట్లు వేశారు. 37,393 ఓట్లు వేయలేదు. ఉదయగిరి లో 2,41,677 ఓట్లల్లో 1,97,970 మంది ఓట్లు వేశారు. 43,707 మంది ఓట్లు వేయలేదు. గతంలో పోల్చితే మంచి ఓట్లువేశారు. ఎక్కువ మంది ఓట్లు వేయకపోడానికి కారణాలు అన్వేషించాల్సి ఉంది. గ్రామాలు, పట్టణాల్లోని వ్యక్తుల ఎక్కువ మంది బాధ్యతగా వచ్చి ఓట్లు వేశారు. జిల్లాలో సుమారు 3.96 లక్షల మంది ఎందుకు ఓటు వేయలేదో పరిశీలిస్తే వాస్తవాలు బయటకొస్తాయి. ఇందులో చనిపోయినవారు రెండు, మూడు ఓట్లు ఉన్నవారే అధికంగా ఉన్నట్లు సమాచారం. అధికారుల ఆ దిశగా పరిశీలిస్తే అసలైన ఓటర్లు బయటపడుతారు.

పోలీస్ యాక్టు 30 అమలు

నెల్లూరు : నగర సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని నగర డిఎస్‌పి డి.శ్రీనివాసులరెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ,జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని నగర డివిజన్ పరిధిలో ఈ యాక్ట్ అమల్లో ఉంటున్నారు. ఈ ఈ యాక్ట్ ప్రకారం ప్రజలు, రాజకీయపార్టీలు ఇతర ఏ సంఘాలు ముందస్తు అనుమతి లేనిదే ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించ రాదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా అసాంఘిక కార్యక్రమాలను నిర్వహించ రాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టరీత్యాకఠిన చర్యలు తీసు కుంటామని పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



విరాళం అందజేత

కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కోవూరు రోడ్డులో ఉన్న ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానానికి కందుకూరు పట్టణానికి చెందిన లంకెసపల్లి వీరాచారి సతీమణి రావమ్మ రూ 10 116 వేలను కనకదుర్గమ్మ గుడి పూజారి మాధవ శర్మ చేతికి అందించారు.

రేపు గవర్నర్ రాక


ప్రయాణంలో మార్పు - అధికారుల ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రేపు జిల్లాకు రానున్నారు. అందుకు సంబంధించి ఏర్పాట్లను కలెక్టర్ హరినారాయణన్, ఎస్‌పి ఆరిఫ్ పరిశీలించారు. సోమవారం కాకుటూరు లోని యూనివర్సిటీకి వెళ్లి పరిశీలించారు. గవర్నర్ పర్యటనలో స్వల్పమార్పు వచ్చింది. తొలుత ఆయన హెలికాప్టర్‌లో రేపు ఉదయం నగరానికి రావాల్సి ఉంది. నేడు రాత్రికి రైలులో నెల్లూరులో చేరుకొనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులు చేపట్టారు. కలెక్టర్ స్నాతకోత్సవ వేడుకకు హాజరుకానున్న అతిథులు, విద్యార్థుల సంఖ్య, చేపట్టిన ఏర్పాట్ల వివరాలను వైస్ ఛాన్సలర్ జిఎం సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వర్షం వచ్చినా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల సిబ్బంది సమన్వ యంతో పనిచేసి గవర్నర్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పోలీసు అధికారులు బందోబస్తు,



ఏర్పాట్లును పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి



గవర్నర్ అబ్దుల్ నజీర్

వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అంబులెన్సులు, ఇతర వైద్య సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. లయజినింగ్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. గవర్నర్ పర్యటనకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ తెలిపారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్‌ఒ పీజా సాంబశివారెడ్డి, సుడా విసి బాపిరెడ్డి, డిఎస్‌పి వీరాంజనేయ రెడ్డి, డిఎం అండ్ హెచ్ఒ పెంచలయ్య, ఆర్‌అండ్‌బి ఎస్ఇ అశోక్ కుమార్ తదితరులున్నారు.

నాపై బురద చల్లుతున్నారు..

జెరాక్స్ కాపీతో స్టిక్కర్ పెట్టుకున్నారు - మంత్రి కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి భయంతోనే టీడీపీ నేతలు తనపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. బెంగుళూరు సమీపంలోని ఎలక్ట్రానిక్ సిటీలో ఆదివారం రాత్రి జరిగిన రేవ్ పార్టీలో ఓ కారుకు నా పేరిట ఉన్న ఎమ్మెల్యే స్టిక్కర్ ఉందనే నెపంతో తనపై బురద జల్లడం సరికాదన్నారు. ఆ కారుతో కానీ, ఆ కారు ఓనర్‌తో కానీ, ఆ కారులో ప్రయాణించిన వారితో కానీ తనకు ఎలాంటి సంబంధమూ లేదన్నారు. ఈ కారు రిజిస్ట్రేషన్ విజయవాడకు చెందిన తుమ్మల వెంకటేశ్వరరావు పేరిట ఉందని, అతనెవరో కూడా తనకు తెలియదన్నారు. పైగా ఈ కారుకున్న ఎమ్మెల్యే స్టిక్కర్ జిరాక్స్ కాపీ అని పేర్కొన్నారు. తన ప్రమేయం లేకుండా ఎమ్మెల్యే స్టిక్కర్ వినియోగించడంపై ఇప్పటికే తాను పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. మరొక పక్క ఈ రేవ్‌పార్టీ వ్యవహారంపై బెంగుళూరు నార్కోటిక్ పోలీసులు కేసు నమోదు చేశారని, సమగ్ర దర్యాప్తు జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరి పాత్ర ఏమిటో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వైసిపి రాష్ట్రంలో మరోసారి ప్రభంజనం సృష్టించనున్నట్టు స్పష్టంగా వారికి అర్థమైపో యిందన్నారు. ఆ ఓటమి భయంతోనే పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత తనపై పనిగట్టుకొని ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు : మూడేళ్ల కిందట బాబా రామదూత ఆక్రమించిన భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించినా ,ఇంతవరకు స్వాధీనం చేసు కోక పోగా, ఆక్రమణ భూమిలో ఆ దొంగస్వామి దీక్ష కార్యక్రమం జరపడం, అధికారుల నిర్లక్ష్యానికి , భాధ్యతారాహిత్యానికి నిదర్శనమని హేతువాద సంఘం అద్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య ఒ ప్రకటనలో తెలిపారు. రూ. లక్షల్లో జీతాలు తీసుకుంటున్న అధికారులు దొంగ బాబాకు దాసోహ మంటున్నారని విమర్శించారు. ఆయన చేపట్టిన దీక్షా కార్యక్రమాలకు అనుమ తివ్వడం చట్ట విరుదమన్నారు.ప్రిన్సిపల్ సెక్రటరి ఆదేశాలుఅమలు జరప నందుకు కలెక్టర్, గుడ్లూరు తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.

రక్తదానం గొప్పది..

ప్రజాశక్తి-గుడ్లూరు :జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎన్‌టిఆర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో గుడ్లూర ఎలోని మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. రక్తదానం ఇచ్చేందుకు 53 మంది యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు కేక్ కట్ చేసి ఎన్‌టిఆర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం నిర్వహించారు. న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్ మెడికల్ సభ్యుల బందం చేపట్టింది.



22న 'విఎస్‌యు' స్నాతకోత్సవం

ప్రజాశక్తి-వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎనిమిది, తొమ్మిది స్నాతకోత్సవాలను నిర్వహించుకునేందుకు సన్నద్ధమవుతోందని యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.ఎం.సుందరవల్లి తెలిపారు. ఈ నెల 22న కాకుటూరులోని వర్సిటీ కళాశాల ప్రాంగణంలో స్నాతకోత్సవం జరగనుందని, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్రారెడ్డితో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గతేడాది వర్సిటీలో సిబ్బంది మొత్తం న్యాక్ గ్రేడ్ సాధించడంలో నిమగ్నమైనందున స్నాతకోత్సవం నిర్వహించలేదని, న్యాక్‌లో "ఎ" గ్రేడ్ రావడం శుభపరిణామమని, ఇప్పుడు ప్రతి ష్టాత్మకంగా రెండు స్నాతకోత్సవాలు కలిపి జరుపుతున్నామన్నారు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షతన స్నాతకోత్సవం జరుగుతుందని, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ జి.సతీష్ రెడ్డి స్నాతకోపన్యాసం చేస్తారని తెలిపారు. హైదరాబాద్ అపోలో హాస్పిటల్‌లో వైద్యసేవలు అందించే ప్రముఖ ఇఎన్‌టి వైద్యులు డాక్టర్ ఈ.సీ.వినయ కుమార్‌కు గౌరవ డాక్టరేట్ అందిస్తున్నామన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్రారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్.విజయ, కావలి వర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య టి.వీరారెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆర్.మధుమతి పాల్గొన్నారు.

49 సార్లు రక్తదానం..

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్ర ప్రభుత్వ న్యాయవాది మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో 49వ సారి రక్తదానం చేశారు.సోమవారం రక్తదానం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తము యొక్క ఆవశ్యకత రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిం చారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు సంవత్సరంలో నాలుగు సార్లు రక్తం దానం చేయవచ్చన్నారు. ఒక్కరు చేసే రక్తదానం వల్ల ముగ్గరి ప్రాణాలు కాపాడవచ్చున్నారు. రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు మరియు ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి కోటారెడ్డి, కార్యదర్శి పి. మస్తాన య్య, స్పాస్టిక్ సెంటర్ కొ కన్వీనర్ యన్ బల రామయ్య నాయుడు రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ స్పాస్టిక్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

తాగునీటి సమస్యల పరిష్కారానికి

ప్రత్యేక కార్యాచరణ అమలు

ప్రజాశక్తి-నెల్లూరు :వేసవి తీవ్రత దష్ట్యా జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక కార్యా చరణతో పనిచేయాలని కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వేసవిలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేపట్టాల్సిన చర్యలపై వివిధ విభాగాల ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో వేసవికాలం దష్ట్యా తాగు నీటికి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. నెల్లూరు, కందుకూరు, కావలి, ఆత్మకూరు మున్సిపాలిటీల్లో తాగు నీటికి ఇబ్బందులు లేకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులలో ఎప్పటికప్పుడు నీటి నిల్వలను పరిశీలిస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటిని నిల్వ చేసుకోవాలని మున్సిపల్ కమి షనర్లు, ఇంజినీర్లకు సూచించారు. నీటి నాణ్యతను పరీక్షించి, పరిశుభ్రమైన నీటిని సర ఫరా చేయాలన్నారు. తాగునీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలన్నారు. ఫిర్యాదును పరిష్కరించిన వెంటనే సమస్య తెలిపిన వారికి ఫోన్ చేసి సమస్య పరిష్కారం పై వారి అభిప్రాయం తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సమస్య పరిష్కారం అయిన వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఫిర్యాదుదారుతో ఒక ఫోటో తీసుకొని, ఉమ్మడి నివేదికను అందిం చాలన్నారు. సమీక్షలో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డ్వామా పిడి వెంకట్రావు, ఇరిగేషన్, తెలుగుగంగ ప్రాజెక్టు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు కష్ణమోహన్, రమణారెడ్డి, ఎస్.కె మర్దన్ అలీ పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

పలుచోట్ల కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో పలు ప్రాంతాల్లో ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేత, దోపిడీల నివారణ, అసాంఘిక శక్తుల ఏరివేతే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్ధేశ్య మన్నారు. డిఎస్‌పి, సిఐ, ఎస్ఐ, స్పెషల్ పార్టీల పర్యవేక్షణలో నగర పరిధిలోని వేదాయ పాళెం, కావలి 2 టౌన్, ఉదయగిరి, వి సత్రం, ఆత్మకూరు, సైదాపురం, బుచ్చి, టి.పి.గూడూరు, ముత్తుకూరు పరిధిలలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ ఆపరేషన్ లక్ష్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, చోరీ సొత్తు, అను మానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ఆయా పరిధిలోని గ్రామాలలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా శోధించి సరైన పత్రాలు లేని 40 బైకులు , 1 ఆటో స్వాధీనం చేసుకున్నారు.



వరిలో సమగ్ర పోషకాలపై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వరిలో సమగ్ర పోషక యాజమాన్యం పై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి సూచించారు. సోమవారం మండలంలోని వరిగొండ బిట్-1, 2 రైతు భరోసా కేంద్రాల పరిధిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వరిసాగులో చేపట్టాల్సిన అంశాల గురించి ఆమె వివరించారు. ఇటీవల కాలంలో వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు, వర్షాభావ పరిస్థితులు, అలస్యంగా కురిసే వర్షాలు, చీడపీడలు, వరిలో దిగుబడులపై ఉత్పత్తిపై ఇతర అంశాలైన నేల, నీరు, విత్తనాలతో పాటుగా ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా పోషకాల యాజమాన్యం. వరిలో సరాసరి దిగుబడి పెంచడానికి అందుబాటులో ఉన్న తక్కువ ఖర్చుతో కూడిన పద్ధతులను వినియోగించాలని సూచించారు. కేవలం రసాయన ఎరువులనే వాడకుండా సేంద్రియ పదార్థాల వాడకాన్ని పెంచుతు భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన ఫలవంతమైన నేలను అందించాలని పేర్కొన్నారు. వరి పంటలో అ ధిక, సుస్థిర దిగుబడులు సాధించాలంటే పోషక పదార్థాలు సమతుల్యంగా తగిన మోతాదులో అందాలంటే స మగ్ర పోషక యాజమాన్యం చేపట్టాలని తెలిపారు. సమతుల్యంగా పోషక పదార్థాలు వాడకపోతే తె గుళ్ల వల్ల పంట ఎదుగుదల తగ్గి దిగుబడి తగ్గిపోతుం దని, పంట అవసరాన్ని బట్టి, భూసార సహజ వనరుల శక్తిని సమన్వయం చేసి నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువుల వాడకం నిష్పత్తిని నిర్ణయించాలన్నారు. కేవలం నత్రజని ఎరువులనే అధికంగా వాడి భాస్వరం పొటాష్ ఎరువులను వాడకపోవడం వలన చీడపీడల ఉధతి ఎక్కువై పంట నాణ్యత తగ్గుతుందని సూచించారు. భూసార పరిరక్షణకు, సుస్థిర దిగుబడులకు, ఉత్పత్తి స్తబ్ధతను అధిగమించడానికి రసాయన ఎరువులతో పాటు అందుబాటులోని సేంద్రియ ఎరువులు గానీ, జీవన ఎరువులుగానీ 30-50 శాతం మేర వాడుకోవాలని, అంతేగాక పచ్చిరొట్ట ఎరువులు కూడా వాడి పైరుకు సమతుల్యంగా పోషక పదార్థాలు అందించాలని సూ చించారు. రైతులు సద్వినియోగం చేసుకొని వ్యవసాయలో అభివృద్ధి చెందాలని సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయ కులు సుమంత్, ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మాచవరం, మోపాడు గ్రామాల్లో భూసార పరిరక్షణకై రైతులకు అవగాహన సదస్సు మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రైతులందరూ ఖరీఫ్ సీజన్లో ముందు జాగ్రత్తగా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు , ప్రకతి వ్యవసాయ పద్ధతులు పాటించి భూసారాన్ని పెంపొందించాలని సూచిం చారు. పచ్చిరొట్ట విత్తనాలు పిల్లిపేసర, జనుము , జీలుగ పైర్లను పూత దశలో భూమిలో కలియదున్నడం వల్ల భూమిలో కర్బన శాతం వద్ధి చెంది, స్థూల సూక్ష్మ పోషకాలు , తేమ శాతం అభివద్ధి చెందుతుందన్నారు. భూసారం ప్రస్తుతం వ్యవసాయశాఖ ద్వారా 50 శాతం రాయితీతో పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జనుము పూర్తి ఖరీదు రూ 88సబ్సిడీ పోను రూ 44, పిల్లిపెసర పూర్తి ఖరీదు రూ 134 సబ్సిడీపోను రూ 67, జీలుగ పూర్తి ఖరీదు రూ 88సబ్సిడీ పోను రూ 44ఒక కేజీ విత్తనానికి రైతులు చెల్లించాలన్నారు. కావాల్సిన రైతులు ముందుగా రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా పేర్లు నమోదు చేసుకొని, డబ్బులు చెల్లించి పొంద వచ్చునన్నారు. కందుకూరు మండలానికి జనుము 151 క్వింటలూ, పిల్లిపెసర 34 క్వింటాళ్ల మంజూర య్యాయన్నారు. మండల వ్యవసాయాధికారి రాము తెలిపారు. మాచవరం, మోపాడు గ్రామ వ్యవసాయ సహా యకులు రోని రెచల్, రమణయ్య ఉన్నారు.



వృద్ధాశ్రమ నిర్మాణానికి స్థలం కేటాయించాలి



ప్రజాశక్తి-కావలి కావలి ఎల్డర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వృద్ధాశ్రమానికి ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ స్థలం కేటాయించి సీనియర్ సిటిజన్స్‌ను కాపాడాలని సదరు క్లబ్ బాధ్యులు విజ్ఞప్తి చేశారు. "ఎల్డర్స్ క్లబ్ఇంటర్ నేషనల్‌కు అనుబంధంగా కావలి పట్టణంలో గత నాలుగేళ్లుగా అనేక ప్రజా, వృద్ధుల సమస్యలపై చురుగ్గా పనిచేస్తున్న కావలి ఎల్డర్స్ క్లబ్ సోమవారం 10 గంటలకు, వాయునందన ప్రెస్ వీధిలోని "శ్రీనివాసం" కళ్యాణ మండపంలో, నెలవారీ సమావేశం, పలువిషయాలను చర్చించి. గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య సమావేశాన్ని ప్రారంభించారు. అధ్యక్షులు, జెబిఎస్ నాయుడు అధ్యక్షత వహించారు. ప్రతి ఏడాది ఏప్రిల్‌లో 55 సంవత్సరాలు నిండిన ఎవరైనా తమ క్లబ్‌లో రూ.500 సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యులుగా చేరవని పిలుపునిచ్చారు. సెక్రటరీగా నారా మాలకొండయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జె.బి.ఎం.నాయుడు, దుగ్గిశెట్టి బాలయ్య, సి.శారద, బి.వీరాస్వామి, జాఫర్ ఖాన్, ట్రెజరర్, విద్యా సాగర్, పార్వతి శంకర్, టి.విద్యాపతి, శింగయ్య, రామచంద్రయ్య, ఎస్.జాలారావు, ఇమున, నాగేశ్వరరావు, శివనాగేశ్వరరావు, బి.రామ్మూర్తి, తదితర సభ్యులు పాల్గొన్నారు.

సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా



ప్రజాశక్తి-ఉదయగిరి : 50శాతం సబ్సిడీతో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎ.అంజనేయులు నాయక్ తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పంట పొలాలకు ఎంతో మేలు చేసి నేలను సారవంతం చేసే పచ్చిరొట్ట విత్తనాలు 50శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. 50శాతం సబ్సిడీ ధర పోను రైతులు 10 కేజీల జీలుగలు కోసం రూ.440, 10కేజీల జనుములు కోసం రూ.440, 8కేజీల పిల్లిపెసర కోసం రూ.536 తమ రైతు భరోసా కేంద్రాలలోని వ్యవసాయ సహాయకుని ద్వారా నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఒక ఎకరాకు ఒక సంచి పచ్చిరొట్ట విత్తనాలు చొప్పున అధికంగా ఐదు ఎకరాల వరకు రైతులు ఈ అవకాశాన్ని పొందవచ్చన్నారు. రసాయన ఎరువుల వాడకం వల్ల భూమిలోని సహజ సిద్ధమైన పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు అంతరించటంతో పాటు పంట పొలాలు నిస్సారమవుతున్న తరుణంలో పచ్చిరొట్ట ఎరువులను వాడినట్లయితే భూమిలో సేంద్రియ కర్బనశాతం పెంచడంతోపాటు స్థూల, సూక్ష్మ పోషకాలను మొక్కలకు అందుబాటులో ఉంచడానికి తోడ్పడుతుందన్నారు. ఇలాంటి సమస్యాత్మకమైన చౌడు భూములలో పచ్చి రొట్ట ఎరువులు సాగు రైతులకు ఎంతో మేలు చేస్తాయన్నారు.

ఆస్తి కోసం వేధింపులు



ప్రజాశక్తి-కావలి : ఆస్తి కోసం లేనిపోని కేసులు పెట్టి పోలీసులతో తనను వేధిస్తున్నారని రెండు రోజులుగా తన ఇంటి దగ్గర పోలీసులను కాపల పెట్టి తనను ఇంటికి కూడా రానివ్వ కుండా మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని కావలి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కొసూరి శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తమ తండ్రి కొసూరి శేషయ్య గత కొద్ది రోజుల క్రితం ఒంగోలు రైల్వేస్టేషన్ పరిధిలో రైలు పట్టాలపై పడి చనిపోయారని సమాచారం తెలిసిందని. విషయం తెలుసుకున్న తాను వెళ్లి చూడగా తమ నాన్న అని తెలిసింది. అనంతరం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం తనకు డెత్ సర్టిఫికెట్ ఇచ్చారు. అనంతరం తమ కుటుంబ సభ్యులు అమ్మ బాలమ్మ, అక్క దద్దల రమణమ్మ, చెల్లెలు నాసిన సుమతీ బాలవ, నాన్నపై ఉండే ఆస్తి కోసం డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారన్నారు. తాను అది ఇవ్వక పోయేసరికి తనపై అక్రమ కేసులు పెట్టారన్నారు. కొద్ది రోజుల క్రితం కూడా తనకు తెలియకుండా రెండు ఎకరాల భూమిని అమ్మ, అక్క వాళ్లు అమ్ముకున్నారన్నారు. ఇప్పుడు తనపై అక్రమ కేసులు పెట్టి డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలని కావలి రూరల్ సిఐ శ్రీనివాసంతో బెదిరిస్తున్నారని వాపోయారు. ఇది తమ కుటుంబ సమస్య అని తెలిసిన కూడా శ్రీనివాసులు వేధిస్తూ, డెత్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే మర్డర్ కేసు పెడతానని బెదిరిస్తున్నారని తన ఇంటి దగ్గర పోలీసులను కూడా కాపలా పెట్టారని పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని లేని ఎడల తనకు ఏమైనా జరిగితే దానికి కారణం తన కుటుంబసభ్యులు, రూరల్ సిఐ. శ్రీనివాసులు మాత్రమే కారణం అవుతారన్నారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి దుర్గంపై వైసిపి జెండా..

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి దుర్గంపై ఎగరబోయేది వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి జెండా ఎగరబోతుందని ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య పేర్కొన్నారు. సోమవారం నెల్లూరులోని మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి 13న జరిగిన ఎన్నికల సరళిపై చర్చించారు. మేకపాటి కుటుంబంపై మండలంలో ప్రతి గ్రామంలో చూపుతున్న ఆదరాభిమానాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారన్నారు. అనంతరం రాజకీయ అంశాలపై చర్చ చేశారు.

కోవూరులో దొంగలు హల్‌చల్


ప్రజాశక్తి-కోవూరు : కోవూరులో దొంగలు రెచ్చిపోతున్నారు. చిన్నపడుగుపాడు గ్రామం బండారుమాన్యంలో తాళం వేసిన రెండు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. రెండు ఇళ్లలో విలువైన వస్తువులు లేకపోవడంతో ఓ ఇంట్లో దొరికిన ఏడు వేల నగదు పట్టుకెళ్లారు. ఇంటికి తాళం వేసి ఇతర పనుల నిమిత్తం కుటుంబ సభ్యులు బయటకు వెళ్లగా తాళం పగలగొట్టి చోరీకి ప్రయత్నించారు. సమత అనే మహిళ నివాసంలో ఏడు వేల నగదు మాత్రమే దొరకడంతో, దొంగలు ఆ నగదుతో పరారయ్యారు. సమాచారం అందుకున్న కోవూరు సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ రంగనాథ్ గౌడ్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిత్రలేఖనంతో ఫోన్‌లకు చెక్



ప్రజాశక్తి-కోవూరు : పిల్లలలో చిన్ననాటి నుంచి చిత్రలేఖనం ప్రోత్సహించడం ద్వారా ఫోన్‌ల చెరనుంచి విముక్తి కలిగించొచ్చని జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు గండికోట సుధీర్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొమ్మలు గీయడం, భాగాలు గుర్తించడం ద్వారా సజనాత్మకత, ఊహాశక్తి, జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో ప్రతిరోజూ విభిన్న కార్యక్రమాలు పిల్లల కోసం నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు గ్రంథాలయానికి పిల్లలను పంపాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కె.మంజులత, గ్రంథపాఠకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ప్రజాశక్తి-కొండాపురం : అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను కొండాపురం పోలీసులు ఆదివారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ మహేంద్ర తెలిపిన వివరాల మేరకు.. భీమవరం నుండి పార్లపల్లికి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టరును యజమాని రఘుపతిని ఎర్రపాలెం మలుపు వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో దాడులు నిర్వహించామన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. గత కొంతకాలంగా అతను అక్రమంగా తీసుకు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు.

ఉచిత ఖత్నాలు



ప్రజాశక్తి-ఉదయగిరి : సంగం, ఆత్మకూరు, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాల పేద ముస్లిములకు ఉచిత ఒడుగులు ఖత్నాల కార్యక్రమాన్ని రహతులీల్ అలామీన్ ట్రస్ట్ నిర్వాహకులు నిర్వహించారు. సోమవారం స్థానిక ప్రగతి జూనియర్ కళాశాల ఆవరణంలో ఉచిత ఒడుగులు (ఖత్నాలు) కార్యక్రమం రహతులీల్ అలామీన్ ట్రస్ట్ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు హుమాయున్ అఫ్రోజ్ దస్తగిరి అహ్మద్ ఎస్దాని అజీజ్ జాఫర్ అహ్మద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల) : చేజర్ల మండలం పుట్టుపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ పట్టాభిరామ ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు శ్రీరాములవారికి ప్రసాదాలు సమర్పించుకున్నారు. ఆలయ పూజారి గుదిమెళ్ళ శ్రీహరి సీతారాముల వారికి అంగరంగ వైభవంగా అలంకరణ జరిపి వేదమంత్రాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయాన్నే శ్రీరాముడిని గరుడ వాహనంపై గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గరుడ వాహనంపై ఊరేగించి అంగరంగ వైభవంగా ఈ ఉత్సవాన్ని నిర్వహించారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన



మాట్లాడుతున్న వి.దేవసేనమ్మ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ మండలంలోని వాసిలి, వెంకటరావు పల్లి రైతుభరోసా కేంద్రాల పరిధిలోని రైతులతో పిఎం పిఆర్ఎన్ఎఎం పథకం కింద భూసార పరిరక్షణపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ నేల ఆరోగ్యం భూసార పరిరక్షణ కోసం రైతులు రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ, జీవన ఎరువుల వాడకం పెంపొందించాలన్నారు. వివిధ పంటలలో పరిరక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడకుండా తేడా ఎరువు కోళ్ల వానపాముల ఎరువులతో పాటు జీవన ఎరువులు అయినా అజో స్పైరిల్లం వాడడం వల్ల భూసారం పెంపొందించవచ్చన్నారు. మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్ బాబు మాట్లాడుతూ నేలలో సేంద్రియ కర్బనం పెంపొందించేందుకు ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట ఫైర్లైన జీలుగా, జనుము, పిల్లిపెసర విత్తనాలను అందిస్తున్నారు. సబ్సిడీ పోనూ కిలో రూ.44 లెక్కన జనుములు సబ్సిడీ పోనూ కిలో రూ.44 లెక్కనపిల్లి పెసర విత్తనాలు సబ్సిడీ పోను కిలో రూ.67 లెక్కన సంబంధిత రైతు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్నామన్నారు. రైతుల ఆయా ఆధార్, పొలం పాస్‌పుస్తకాలు జిరాక్స్ కాపీలతో సంబంధిత ఆర్‌బికెలలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో విఎఎ పి.ఈశ్వరయ్య, ఎంపిఇఒ ఇంద్రాణి, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని అనంతసాగరం -1, 2 గ్రామ రైతు భరోసా కేంద్రాల్లో పిఎం ప్రణామ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాలలో మండల వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. రైతులు పూర్తిగా రసాయన ఎరువులపై ఆధారపడి భూమాత ఉత్పాదకతను, నేల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల పంటలలో పురుగులు, తెగుళ్ల ఉధృతి పెరగడమే కాకుండా దిగుబడులు తగ్గుతాయని, దీర్ఘకాలం నేలలు వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయన్నారు. నేలల భౌతిక, రసాయన లక్షణాలు మొక్క పెరుగుదలకు అనుకూలంగా ఉండేందుకు, అధిక దిగుబడులు సాధించేందుకు నేలకు సేంద్రియ ఎరువులను కచ్చితంగా జోడించి వ్యవసాయం చేయాలని తెలియజేశారు. సేంద్రియ ఎరువులు పశువుల పేడ రూపంలో కానీ పచ్చిరొట్ట ఎరువులు రూపంలో కానీ నేలకు అందజేయాలని, దానివల్ల నేలలో సేంద్రియ పదార్థం పెరిగి మొక్కలకు పోషకాలను అందజేసే సూక్ష్మ జీవులు వృద్ధి చెంది మొక్కల పెరుగుదల, ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు. జీలుగ, జనుములు, పిల్లిపెసర ఈ వారంలోనే 50శాతం సబ్సిడీపై మండలం లోని అన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా అందజేస్తామని తెలియజేశారు. 50 శాతం సబ్సిడీ పోను జీలుగ, జనుములు కిలో రూ.44 చొప్పున పిల్లి పెసర రూ.67 చొప్పున విక్రయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంసిఆర్‌పి, ఎపిసిఎన్ఎఫ్ పద్మ, విఎఎ మైమున్నీషా, ఐసిఆర్‌పి వెంకటేశ్వర్లు, రాపూరు బాలకొండారెడ్డి పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ అధికారిణి సూచించారు. మండలంలోని ఆలూరు పాడు, రామస్వామిపాలెం గ్రామాల్లో భూసార పరిరక్షకు సంబంధించి సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తప్పని సరిగా భూసార పరీక్షలు చేసుకోవాలన్నారు. దాని ఫలితాలు ఆధారంగా ఎరువులు వినియోగించుకోవాలని కోరారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని, అలాంటి పద్ధతులు అవలంభించాలని తెలిపారు. విత్తనాలు 50శాతం సబ్సిడీపై పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మి, విఎఎ పృథ్వీ, నిహారిక, రైతులు పాల్గొన్నారు.



గోపాలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

డిప్యూటీ ఇఒగా గోపాల్ బాధ్యతలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ ఆత్మకూరు ఉప విద్యాశాఖ అధికారిగా కె.గోపాల్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. తమ కార్యాలయంలో దస్త్రాలపై సంతకాలు చేసి బాధ్యతలు చేపట్టారు. నంద్యాల జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.గోపాల్ బదిలీ నిమిత్తం ఆత్మకూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా ఇవాళ ఆత్మకూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో కావలి ఉప విద్యాశాఖ అధికారి రఘురామయ్య, ఎంఇఒ నజీర్ బాషా, ఆత్మకూరు, సంగం, మర్రిపాడు, అనుమసముద్రంపేట ఎంఇఒలు, ఆత్మకూరు డివిజన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులున్నారు.

ఆత్మకూరులో పోలీస్ యాక్ట్ అమలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ ఆత్మకూరులో 30 పోలీస్ యాక్ట్ ఉంటుందని ఎస్ఐ ముత్యాలరావు తెలిపారు. ఈ సెక్షన్ అమలులో ఉండడం వల్ల ఎవరు కూడా గుంపులుగా చేరవద్దని, ర్యాలీలు ఊరేగింపులు సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. ఎన్నికల కమిషన్ తదుపరి ఉత్తర్వులు వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, అన్ని రాజకీయ పార్టీలు ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు.



మాట్లాడుతున్న జనసేన నాయకులు

జనసేన నుంచి 'అళహరి'ని సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి-కావలి జనసేన పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పని చేసి పార్టీ కేడర్‌ను సైతం తప్పుదోవ పట్టిస్తున్న కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, టౌన్ ప్రెసిడెంట్ పొబ్బ సాయివిఠల్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన కావ్య క్రిష్ణారెడ్డి గెలుపునకు అళహరి సుధాకర్ సహకరించ లేదని, ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని టిడిపి వారి నుంచి పిలుపు వచ్చినా ఆ కార్యక్రమాలకు పోవాల్సిన అవసరం లేదని జనసైనికులకు చెప్పేవారన్నారు. ఇక్కడ జనసేన నేతకు టికెట్ ఇవ్వలేదని మనం చేయాల్సిన అవసరం లేదని తెలిపేవారన్నారు. తాము పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా ఆయన పిలుపు మేరకు ఎన్నికల్లో పోటీ చేసిన కూటమి ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డికి శాయశక్తుల పనిచేశామన్నారు. పార్టీ శ్రేణులకు తెలియకుండా క్రిష్ణారెడ్డి దగ్గర ప్యాకేజీ ఇవ్వాలని కోరారని దానికి ఆయన నిరాకరించడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో లాలూచి సంబంధంతోనే ఇలా పని చేశారని తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి భాధ్యతలు తీసుకున్న రోజు నుంచి కూడా పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయలేదన్నారు. పార్టీ కార్యక్రమాలు తాము నిర్వహిస్తే అతని ఖాతాలో వేసుకొనే వారని తెలిపారు. కావలి గురించి కూడా ఆయనకు తెలియదని ఆయనకు ఇక్కడ బంధువులు కానీ తెలిసిన వారు కానీ ఎవ్వరు లేరన్నారు. ఎవరైనా పరిచయమైతే వారిని పార్టీ పేరుతో డబ్బులు డిమాండ్ చేసే వారన్నారు. ఇలాంటి నాయకుడు తమకు అవసరం లేదని, ఆయన పోకడలు గురించి పార్టీ అధిష్టానంకు పవన్ కళ్యాణ్‌కు తెలియజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసైనికులు నాని, కృష్ణయ్య, మురళికృష్ణ, వెంకటేశ్వర్లు, రవి, మహేంద్ర, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.



వర్షం పడడంతో ఉత్సాహంతో చిన్నారులు

విరువూరులో మోస్తరు వర్షం..

ప్రజాశక్తి-వరికుంటపాడు తీవ్రమైన ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న సమయంలో ఒక్కసారి ఆకాశం మేఘావృతమై మబ్బులు కమ్మి ఉరుములు మెరుపులతో ఓ మోస్తారు వర్షం పడింది. వారం నుండి తీవ్రమైన ఎండ ఒక్క పూతతో అల్లాడుతున్న ప్రజానీకానికి ఈ వర్షం ఊరటనిచ్చింది. చుక్కనీరు లేని వాగుల్లోకి వర్షపు నీరు ప్రవహించడంతో స్థానికులు ఆసక్తిగా చూశారు. ఈ వర్షం ఇలాగే రెండు మూడు దఫాలు పడితే వాతావరణం చల్లబడి వేసవి నుండి ఉపశమనం పొందవచ్చని స్థానికులు అంటున్నారు.

స్కూల్ స్వీపర్లకు జీతాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-కావలి రూరల్ కావలి పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే 26 మంది స్కూల్ స్వీపర్లకు నాలుగు నెలల జీతాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎంఇఒ-1 బండి గోవిందయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే 26మంది స్కూల్ స్వీపర్లు వీరందరూ నిరుపేదలని వీరికి ప్రతినెలా జీతం వస్తేనే వారి కుటుంబాలు గడవడం అంతంత మాత్రంగా ఉంటాయని ఒక నెల జీతం రాకపోయినా తీవ్ర ఇబ్బందులు పడతారని తెలిపారు. ఇప్పటికి నాలుగు నెలల నుండి వీరికి జీతం రాకపోవడంతో మరి ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీరికి ఇచ్చే జీతాలు మాత్రం నెలకు రూ.6వేలు ఇస్తున్నారని, తక్కువ జీతాలతో ఎక్కువ పనులు చేయిస్తున్నారని పనికి తగిన వేతనం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇవ్వడం లేదన్నారు. ఉదయం 7:30 గంటలకు స్కూల్‌కు పోయి సాయంత్రం 4:30 గంటలకు ఇళ్లకు వెళ్తారన్నారు. వీళ్ల ప్రతిరోజు స్కూలు చిమ్మడం, నీళ్ల పెట్టడం, టాయిలెట్లు శుభ్రం చేయడం, పిల్లల జాగ్రత్తలు ఇంకా అనేక పనులు చేస్తుంటారని వీరికిచ్చే తక్కువ జీతాలు కూడా ప్రతినెలా ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు జోక్యం కల్పించుకొని వెంటనే స్కూల్ స్వీపర్లకు రావాల్సిన నాలుగు నెలల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎ.ఆదిలక్ష్మి, పద్మ, ఎం.కామాక్షి, వై.రామయ్య, వి.శివ, సైదమ్మ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న స్కూల్ స్వీపర్లు

పలుచోట్ల కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి-కావలి కావలి పట్టణం తుపాన్ నగర్‌లో సోమవారం ఉదయం కావలి రెండో పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్‌లో కావలి సి.ఐ. తన స్టేషన్ సిబ్బంది 50 మంది, ఎన్నికల కోసం ప్రభుత్వం పంపిన కేంద్ర బలగాలతో కలిసి, ఇస్లాంపేటలోని కొత్త వారిని గుర్తించి, అక్కడ నివసించే రౌడీ, సస్పెక్ట్‌లు ఎలా ఉన్నారని విచారించారు. ఇక్కడ నివసించే ప్రజలు ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎలాంటి ఆధారాలు, కాగితాలు లేని 18మోటార్ సైకిళ్లు, 1ఆటోను స్వాధీనం చేసుకున్నారు. కొత్తవారిని గుర్తించి, ఇక్కడి ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగినా తగుచర్యలు తీసుకుంటామని హెచ్చరించి, స్థానికులకు ధైర్యం చెప్పివచ్చారు.

డిఎస్‌పి కార్డన్ సెర్చ్



ప్రజాశక్తి-కావలి : ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో కార్డన్ సెర్చ్ జరుగుతున్నది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనున్న కారణంగా ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కార్డన్ సెర్చ్‌లు జరుగుతున్నట్లు, సరైన పత్రాలు లేని వాహనాలను అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను, మారణాయుధాలను అదుపులోకి తీసుకుంటున్న కావలి డి.ఎస్.పి., వన్ టౌన్ సిఐ రాజేష్ ఆధ్వర్యంలో వడ్డీపాలెంలో పోలీస్‌లు విస్తృత తనిఖీలు చేపట్టారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఉదయగిరి ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పట్టణంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ గురించి పట్టణవాసులకు అవగాహన కల్పించామన్నారు. అనంతరం అల్లర్లకు, గొడవల జోలికి వెళ్లొద్దని, ఎటువంటి అవాంఛనీయ వివాదాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. మండలంలోని వివాదాస్పద పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక నిఘా ఉందన్నారు. గ్రామాల ప్రజలు కూడా ఈ విషయాన్ని గుర్తించుకొని వివాదాలకు దూరంగా ఉండాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమస్యల వలయంలో చెన్నంపల్లి..

ప్రజాశక్తి-వరికుంటపాడు మండల కేంద్రానికి కూతవేటి దూరంలో ఉన్న తూర్పు చెన్నంపల్లి పంచాయతీలో అడుగడుగున సమస్యలే రాజ్యమేలుతున్నాయి. ఈ సమస్యల నుంచి గట్టెక్క లేక స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గ్రామంలో దాదాపు 1200మంది నివసిస్తున్నారు. వారికి కనీస అవసరాలు అయినటువంటి రోడ్లు, సాగునీరు, డ్రెయినేజీ కాలువలు వంటి వసతులు కూడా లేక జీవనం గడుపుతున్నారు. జగదేవ్ నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న చెన్నంపల్లికి వెళ్లేందుకు తారు రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ తారు లేచిపోయి కంకర రాళ్లతో దర్శనమిస్తుంది. ఆ దారిన రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న, పాలకులు వస్తున్న రోడ్లు వేపిస్తామని, కనీసం వసతులు కల్పిస్తామని ఇస్తున్న హామీలు నీటి మీద రాతలు లాగే మిగిలిపోతున్నాయే తప్ప ఆచరణలో సాధ్యం అవటం లేదు. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్ మరమ్మతులకు గురై ఏడాది అయినా పట్టించుకున్న నాథుడే లేడు. తప్పని పరిస్థితిలో 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న జడదేవికి వెళ్లి క్యాన్లతో తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. మహిళల పరిస్థితి మరింత దయనేయంగా ఉంది. బయట నుంచి వచ్చే ట్యాంకర్ల వద్ద రూ.15 వెచ్చించి 20 లీటర్లను కొనుగోలు చేసి కాలం వెళ్లబుచుకుంటున్నారు. గత ప్రభుత్వంలో గ్రామంలో ప్రధాన రహదారి మాత్రమే సిసి రోడ్డుగా ఏర్పడింది. ఇకపోతే అంతర్గత రహదారులు కానీ, ఎస్‌సి కాలనీలో కానీ సిసి రోడ్లకు నోచుకున్న పాపాన పోలేదు. దాంతో వర్షం వచ్చినప్పుడు రాకపోకలు సాగించేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వచ్చినప్పుడు డ్రెయినేజీ కాలువలు లేక రోడ్లపై నిలిచిన వర్షపు నీటితోనే అడుగు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పొలాలకు సమీపంలో ఉన్న గ్రామమైనందున రాత్రి సమయంలో విష పురుగుల సంచారం ఎక్కువగా ఉంది. వీధి దీపాలు కూడా సక్రమంగా లేకపోవడంతో చీకటి పడితే ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే అడలెత్తిపోతున్నారు. ఇప్పటికైనా పాలకులైన, అధికారులైన స్పందించి కనీస వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.



మరమ్మతులకు గురైన వాటర్‌ప్లాంట్



సిసిరోడ్లు లేని ఎస్‌సి కాలనీ

'పులివర్తి'కి చెంచలబాబు పరామర్శ

ప్రజాశక్తి-ఉదయగిరి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నాని ఇటీవల వైసిపి గుండాల దాడిలో గాయపడడంతో మాజీ జెడ్‌పి చైర్మన్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పి.చెంచలబాబు యాదవ్ సోమవారం తిరుపతిలోని పులివర్తి నాని స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు ఓడిపోతామన్న భయంతోనే దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్యం అన్న విషయం మర్చిపోతున్నారని ప్రజాస్వామ్యంలో ఓటరు తీర్పు అంతిమమని ఎవరైనా ఓటర్ల తీర్పు కట్టుబడి ఉండాల్సిందేనని భౌతిక దాడులతో ప్రజలను భయభ్రాంతులను చేయడం ఎంత మాత్రమూ సమంజసం కాదన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని టిడిపి కూటమి అధికారంలోకి వస్తుందని ఓటమి జీర్ణించుకోలేకనే దాడులకు తెగబడుతున్నారని ఆయన అన్నారు. పులివర్తి నాని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నానిని పరామర్శిస్తున్న చెంచలబాబు

డిప్యూటీ ఇఒకు సన్మానం



ప్రజాశక్తి-అనంతసాగరం ఆత్మకూరు డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గోపాల్ సోమవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అనంతసాగరం మండలం ప్రధానోపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గోపాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని ప్రధానోపాధ్యాయులు పాఠశాల వివరాలు గురించి వివరించారు.